# "తెలుసుకో త్యాగరాజార్చిత...."

సామవేదం శకుంతల

అప్పుడు నాకు తొమ్మిది సంవత్సరములు; మా చెల్లెలికి ఏడు సంవత్సరములు. మా నాన్నగారికి మేమంటే అతి గారాబం. మమ్మల్ని ఎప్పుడూ పల్లెత్తుమాట అనేవారు కారు. ఎవరయినా అన్నా, ఒక దెబ్బ కొట్టినా చూస్తూ వూరుకొనేవారు కాదు. వారిని నాలుగు చివాట్లుపెట్టి గదమాయించేవారు. అసలే పల్లెటూరేమో, గొడ్డూ గోదా జొన్నలు వులవలు ఉడకెయ్యడం, జొన్నపిండి కొట్టడం, గేదెదగ్గర పాలుతియ్యడం, వాటికి పాలేళ్లు సరిగా మేత వేశారో లేదో చూడ్డం ఇటువంటి పనులతో తెమలక సతమతమయి పోయేది మా అమ్మ. అటువంటి పనిసమయంలో ఆమెను ఆ ప్రశ్నలు ఈ ప్రశ్నలు వేస్తూ, చెప్పినమాట వినక విసిగిస్తోంటే పని కాదేమో అన్న తొందరవల్ల మమ్మల్ని కసురుతూ మా నాన్నగారు ఉన్నారో లేదో చూసి రెండు వడ్డిస్తూ కూడా వుండేది.

మా ఇద్దరికీ చిన్నప్పటినుంచీ పాటలు పాడటం అంటే మహా సరదా. ఎవరయినా ఒక కొత్త పాట పాడేరూ అంటే, అది నేర్చుకునేదాకా ఊరుకో బుద్ధయేది కాదు. మా ఇంటిప్రక్క గండికోటవారి కోడలు క్రొత్తగా కాపురానికి వచ్చింది. 'మా కోడలు వచ్చింది చూసిపొండి ఒదినగారూ' అని ఆవిడ మా అమ్మతో చెప్పింది.

"ఏమోనండి వదినగారూ! ఎంత పాలేళ్లు, పాచిమనుష్యులూ వుండి చేసినా, నాకు పనే తెమలదు. సరేలెండి మధ్యాహ్నం కాస్త తొందరగా తెముల్చుకొని వస్తాను" అంది మా అమ్మ, మళ్ళీ తన పనిలోకి వెళ్ళిపోతూ.

ఆ మాటలు వినగానే మేము అమ్మ ఎప్పుడు వాళ్ళఇంటికి వెడుతుందా, మేముకూడా వెళ్ళి వారి కోడల్ని ఎప్పుడు చూద్దామా అని తహతహ పడ్డాం. ఆమె ఏమయినా పాట పాడుతుందేమో, నేర్చుకోవాలని కోరిక కలిగింది. అమ్మ పని ఎప్పుడైపోతుందా అని ఆమె వెంట తిరుగుతూనే ఉన్నాం.

మా నాన్న భోంచేసి పొలం వెళ్ళాక అమ్మ "గండికోట అత్తయ్యగారి కోడలు వచ్చిందట రండర్రా చూసివద్దాం" అని మమ్మల్ని పిలిచింది. పిలిచినదే తడవుగా ఒక్కగంతేసి అమ్మకన్న ముందరే వెళ్ళి వీధిలోపడ్డాం. మా అమ్మ తలుపులూ అవీ వేసుకువచ్చాక, మెల్లిగా వారింటికి వెళ్లాం. మమ్మల్ని చూడగానే "ఏమే పార్వతీ! పిన్నిగారు వచ్చారు చాపవెయ్యి" అని ఆమె కోడలికి ఆజ్ఞాపించింది చాపవేశాక అమ్మ, అత్తయ్యగారు, వారికోడలు అందరం కూర్చున్నాం. మా అమ్మ "పుట్టిల్లు ఏవూరు బుల్లెమ్మా, మీ నాన్నగారికి ఏంపని, అన్నదమ్ములు అప్పచెల్లెళ్ళు ఎంతమంది?" అని ఆ కొత్తకోడల్ని ప్రశ్నల వర్షం కురిపించింది. తరవాత "ఒక పాటపాడు బుల్లెమ్మా" అంది. ఆమె కొత్తగా కాపురానికి రావటం అదే మొదటిసారి కనక అత్తగారివంక పాడమంటుందో వద్దంటుందో అన్నట్లు, చూసింది. అప్పుడు మాకు అత్తగారు ఏమంటుందో, పాడమంటుందో వద్దంటుందో, ఒకవేళ పాడమన్నా సిగ్గువల్ల పాడుతుందో లేదో, అని ఆమె నోటివంక చూస్తూ కూర్చున్నాం. అంతలో "పాడవే ఏదన్నా, ఒక కృతి, పిన్నిగారు వింటారు" అంది అత్తగారు. అన్నదే తడవుగా ఆమె 'శ్రీ రఘువర సుగుణాలయా' అన్న కృతి చక్కగా ఆలాపిస్తూ పాడింది. పాడటం అయ్యాక మాకు బొట్టుపెట్టి తాంబూలం ఇప్పించింది కోడలిచేత అత్తగారు.

మేము తిరిగి ఇంటికి రాగానే "ఏమే అక్కా, ఆవిడ పాడిన కృతి బాగుంది కదుటే" అని మా చెల్లెలు నన్ను అడిగింది. అసలు పాటలంటేనే చెవి కోసుకునేదానికి, ఏ పిచ్చిపాటయినా సరే అనుకున్నదానికి కృతిలంటే నాకు మాత్రం ఇష్టంకాకుండా వుంటుందా? ఏవిధాన్నయితే నేమి, ఇద్దరం కూడబలుక్కుని ఆరోజు మధ్యాహ్నంనించే వారింటికి వెళ్ళి వారి కోడల్ని 'అక్కయ్యా' అని వరస కలిపి పిలుస్తూ, ఈమాటలు ఆమాటలు చెప్పి ఆవిడ్ని నవ్విస్తూ అడిగి మొత్తానికి ఆ పాట నేర్చు

# కొత్త పెన్ను

దామోజీపురపు
దుర్గాప్రసాదరావు

ఆ రోజు ఆదివారం బడిలేదు. నాకేమీతోచటంలేదు. వీధివరండాలో అటూయిటూ పచార్లుచేస్తున్నాను. ఇంతలోనే పూర్తిచేయవలసిన సైన్సునోట్సుసంగతి జ్ఞాపకం వచ్చింది. అదిరాయకపోతే, అనవసరంగా సైన్సుమేష్టారి పేముబెత్తానికి పనికలుగుతుంది. అదికాస్తారాసి, పీడవదిలించుకుందామని పెన్ను కోసం డ్రాయరువద్దకు వెళ్లాను. డ్రాయరులోకి చెయ్యి పోనిచ్చాను.

పెన్ను చేతికితగలలేదు, ఖంగారెత్తిపోయింది, చెయ్యిఇంకా లోపలికిపోనిచ్చాను. కనబడలేదు...... కొంపదీసి పోయిందేమో! ..... అమ్మో! అదిపోతే యింకేమన్నా వుందా? మొన్ననే కొనిచ్చారు నాన్నగారు. పోయిందని తెలుస్తే నన్ను నిలువునాచీరేస్తారు. నాకు దడ ఎక్కువయింది, డ్రాయరంతా వెతికాను. ఇల్లంతా వెతికాను. పుస్తకాలన్నీ చిందరవందర చేసేశాను. అబ్బే! కనబడతేగా! ఆ! వెధవగోపీగాడే తీసివుంటాడని వాడిదగ్గిరికెళ్లి వాణ్ణిదబాయించాను. వాడూ తియ్యలేదు.

ఇకపోయిందని నిశ్చయించుకున్నాను. ఇప్పుడు ఏంచెయ్యాలి? అలాటి పెన్నే ఒకటి ఎవరికి తెలియకుండకొనాలి కొనకపోతే! నాన్నగారు బతకనివ్వరు. రేపుసైన్సునోట్సురాయపోతే స్కూల్లోమేష్టారిచేత దెబ్బలుతప్పవు. ఎలాగరా భగవంతుడా అనుకుంటున్నాను. కొత్తపెన్ను కొనేందుకు డబ్బుకావాలి మూడురూపాయలు వుంటే కాని అలాటిపెన్ను రాదు. ఇంట్లో అడిగితేకానీకూడా యివ్వరు. ఏంచేయాలోతెలియక ఆలోచిస్తుకూచున్నాను. ఆ! జ్ఞాపకంవచ్చింది ఎన్నో రోజులబట్టీ, ఎవరికీ తెలియకుండా జాగ్రత్తగా డబ్బీలోదాచుకుంటున్న

## "తెలుసుకో త్యాగరాజార్చిత...."

కున్నాం. అస్తమానం అదేపనిగా సాధన చేసేసరికి రెండవరోజుకే మాకా పాట కంఠతా వచ్చింది.

మా అమ్మ మమ్మల్ని రోజూ ప్రొద్దున్నే లేపి మేము ముఖం కడుక్కుని వచ్చేదాకా కొంతపని చేసుకుని, తరవాత మాకు నీళ్లుపోసి, తల దువ్వి జడవేసి అన్నం పెట్టిగాని ఇంకోపని ముట్టుకునేదికాదు. ఒకరోజున రోజూలాగే లేపి "ముఖం కడుక్కోండి నీళ్లుపోస్తాను కాగిపోయినాయి" అని చెప్పి తనపని చేసుకుంటోంది. మేము లేచివచ్చి దొడ్లో నీళ్ళపొయ్యివద్ద కూర్చున్నాము. గండికోటవారి ఇంటికి మా ఇంటికి మధ్య గోడ పడిపోవటంవల్ల వారింట్లో ఎవరు తిరుగుతున్నా మాకు కనిపిస్తారు. వారి కోడలు దొడ్లో పనిచేసుకుంటూవుంది. ఆమెను చూడగానే మా అమ్మ ముఖం కడుక్కోమన్నా కడుక్కోకుండా ఆమె చెప్పినపాట రెండవరోజుకే వచ్చిందన్న గర్వంతో ఆవిడ చూస్తోందో లేదోనని ఆవిడవంక చూస్తూ, ఆవిడ చెప్పినపాట పాడుతున్నాం. మా ఖర్మకాలి మా నాన్నగారు ఆ రోజు ఊళ్లోలేరు. అప్పటికి మా అమ్మ మాకు రెండుసార్లు వార్నింగు ఇవ్వటం అయింది. అప్పటికీ మేము వినకుండా 'శ్రీ రఘువర సుగుణాలయా, రామా సరసిజలోచనా, విలోచన ...వేగమె తెలుసుకో త్యాగ..." అంటూ పాట సాగించాం. పాట సాంతం పాడకమునుపే, మా అమ్మ ఎంతసేపటికీ ముఖం కడుక్కోపోవటం చూసి, విసుగుతో మూలనున్న చీపురుకట్ట తీసుకుని, 'వేగమె తెలుసు'కున్నారా 'లేదా, తెలుసుకున్నారా' అని అదేపనిగా మా ఇద్దరి వీపులమీదా వుతకటం మొదలుపెట్టింది. "బాబోయి కొట్టకే తెలుసుకున్నామే" అని ఏడుస్తూ ప్రక్క ఇంటివారికోడలు చూస్తుందేమో అన్న భయంతో లోపలికి పరిగెత్తాం. మెల్లిగా కాసేపు ఏడ్చి కళ్లు తుడుచుకొని వచ్చి ముఖం కడుక్కున్నాం. ఇది అంతా ఆవిడ చూస్తూనే వుంది. ఆరోజునుండి పాటలపిచ్చి మాకు తగ్గిపోయింది. ★